This question paper consists of **32** questions and **8** printed pages.

**8** పుటలున్న ఈ ప్రశ్నపత్రములో **32** ప్రశ్నలున్నవి.

Roll No.
రోల్ నెం.

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | | | |

# TELUGU
## (తెలుగు)
## (205)

**Code No.** **64/S/O/T**
కోడ్ నెం.

**SET** **A**

**Day and Date of Examination :** ……………………………………………………………………

(పరీక్ష యొక్క తేదీ మరియు సమయము)

**Signature of Invigilators :** 1. ……………………………………

(ఇన్విజిలేటర్ల యొక్క సంతకము)

2. ……………………………………

---

సూచనలు :

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నాపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలోని పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుసక్రమంలో ఉన్నది, లేనిది కూడా సరిచూచుకోవాలి.
3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **(A), (B), (C)** మరియు **(D)** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలో రాయాలి.
4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయం **కేటాయించలేదు.** అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువులోగా జవాబులు రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం కోడ్ నెం. **64/S/O/T, Set A** సమాధాన పత్రం మీద రాయాలి.

# TELUGU

## (తెలుగు)

## (205)

సమయం : **3** గంటలు] [గరిష్ఠ మార్కులు : **100**

**గమనిక :** (1) అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.

(2) ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.

(3) నిర్దేశిత సమయంలోనే జవాబులు రాయాలి.

---

బహుళైచ్ఛిక ప్రశ్నలు. వీటి సమాధానాలు మీ సమాధాన పుస్తకంలో రాయండి. **1 × 10 = 10**

1. ఏనుగు లక్ష్మణ కవి ఏ శతాబ్దం వాడు ?

(A) 15 వ శతాబ్దం (B) 16 వ శతాబ్దం

(C) 17 వ శతాబ్దం (D) 18 వ శతాబ్దం

2. " ముత్యాల సరాలు" ఎవరు రాసారు ?

(A) రాయప్రోలు (B) జాషువా

(C) కృష్ణ శాస్త్రి (D) గురజాడ

3. "ఏదేశమేగినా, ఎందుకాలిడానా పొగడరా నీ తల్లి భూమి భారతిని" – ఈ మాటలు అన్న కవి

(A) గురజాడ అప్పారావు (B) రాయప్రోలు సుబ్బారావు

(C) దేవులపల్లి కృష్ణశాస్త్రి (D) నాయని సుబ్బారావు

4. బోయి భీమన్న ఈ జిల్లాలో జన్మించారు.

(A) పశ్చిమ గోదావరి (B) తూర్పు గోదావరి

(C) కృష్ణా (D) విశాఖపట్టణం

5. ఆపిల్ చెట్టు పైనుంచి కిందపడడం చూసిన శాస్త్రవేత్త

(A) డార్విన్ (B) అరిస్టాటిల్

(C) ఐన్‌స్టీన్ (D) న్యూటన్

6. "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అంటే

(A) తమిళం (B) మళయాళం

(C) తెలుగు (D) కన్నడ

7. "లేపాక్షి బసవయ్య లేచి రావయ్యా" అన్న కవి

(A) బాపిరాజు (B) అన్నమయ్య

(C) కృష్ణశాస్త్రి (D) త్యాగయ్య

8. ఆంధ్ర కవితా పితామహుడు

(A) తిక్కన (B) నన్నయ

(C) శ్రీనాథుడు (D) పెద్దన

9. పద్మనాభుడు ఎవరు ?

(A) బ్రహ్మ (B) విష్ణువు

(C) మహేశ్వరుడు (D) వినాయకుడు

10. "తాళ్ళపాక తిమ్మక్క" పాత్ర రచయిత

(A) తిమ్మక్క (B) ఊటుకూరి లక్ష్మీ కాంతమ్మ

(C) బండారు అచ్చమాంబ (D) కనుపర్తి వరలక్ష్మీ అమ్మ

11. శివతాండవాన్ని గురించి వర్ణించండి. **5**

**లేదా**

గిరిజనాభివృద్ధి కోసం తీసుకునే చర్యలను వివరించండి.

12. సీతా స్వయంవరాన్ని వివరించండి. **5**

**లేదా**

విజయనగర రాజుల సాహిత్య కళాభిమానాలను గురించి తెలపండి.

13. నేటి కాలంలో జరుగుతున్న క్రీడా పోటీల గురించి మీ మాటలలో తెలపండి. **4**

**లేదా**

" ఆంధ్రమహిళా సభ" కృషిని వివరించండి.

14. "నీవేమైనా చేయగలవు" పాఠ్య సారాంశాన్ని వివరించండి. **4**

**లేదా**

"ఎందుకు పారేస్తాను నాన్నా" కథా సారాంశాన్ని తెల్పండి.

15. శాస్త్ర దృష్టి అవసరాన్ని తెలపండి. **4**

**లేదా**

ప్రహ్లాదుడు, హిరణ్యకశిపుల సంబంధాన్ని వివరించండి.

16. కింది వాటిల్లో **ఆరింటికి** జవాబులు రాయండి. **6 × 3 = 18**

(a) విద్య యొక్క ప్రాముఖ్యాన్ని వివరించండి.

(b) రాయడం వలన కలిగే ప్రయోజనాలను తెలపండి.

(c) దేశభక్తి భావనను వివరించండి.

(d) స్వామి వివేకానందుడు ఏం బోధించారు ?

(e) నిత్య జీవితంలో శాస్త్రీయత ఆవశ్యకతను తెలపండి.

(f) హైస్కూలు వాతావరణం ఎలా ఉండాలో మీ పాఠ్యభాగాన్ని ఆధారంగా చేసుకొని చర్చించండి.

(g) దాశరథి ఎవరిని లేవడానికి ప్రయత్నించాడు ?

(h) భాషాభిమానాన్ని ఎట్లా పెంపొందించుకోవాలి ?

(i) "త్యాగరాజు" కృతులు ప్రత్యేకతను తెల్పండి.

(j) మొల్ల రచనా విధానాన్ని గురించి తెలపండి.

17. కింది పద్యాల్లో **ఒక** దానికి ప్రతిపదార్థ, తాత్పర్యాలు రాయండి. **5**

(A) తరుణీ సుందర దంత ఘట్టనలసత్ తాంబూల రాగ ప్రభా
స్ఫురణీ యాధరబింబ మట్టులదిగో సూర్యుండు ప్రాచీధరా
ధర కూటమ్మపయిన్ పదమ్మొలిడి సౌందర్యమ్ము చేకూర్చెను
ర్వరకున్; నిద్దుర లెండు తెల్గు జనులారా ! సుప్రభాతంబిదే.

**లేదా**

(B) ఘోర వికార సన్నిహిత కోప ముఖంబులు దీప్త విద్యుదు
త్కారుణ దారుణాక్షములు నై నిజ దృష్టి విషాగ్ని నన్యులం
జెరగ నీక యేర్చుచు బ్రసిద్ధముగా నమ్మృతంబు చుట్టు ర
క్షారతి నున్న యుగ్ర భుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్.

18. పార్వతీశం ఇంగ్లండు ప్రయాణాన్ని గురించి మీ మాటల్లో వివరించండి. **5**

**లేదా**

పార్వతీశం పాత్ర చిత్రణ చేయండి.

19. చెన్న పట్నం సత్రంలో పార్వతీశం అనుభవాలను తెల్పండి. **4**

**లేదా**

బారిష్టరు పార్వతీశం నవలలోని హాస్య సన్నివేశాల్ని తెలపండి.

20. కింది వాటిల్లో **రెండింటికి** జవాబులు రాయండి. **2 × 3 = 6**

(A) పార్వతీశానికి సమాజం పట్ల ఉన్న ఆలోచనలు.

(B) విదేశీయానానికి తీసుకోవలసిన జాగ్రత్తలు.

(C) మార్సెయిల్సు హోటల్లో పార్వతీశం అనుభవాలు.

21. కింది వాటిల్లో **ఒక** దానికి **10** వాక్యాలలో జవాబు రాయండి. **3 × 1 = 3**

(A) రచయిత – సామాజిక స్పృహ

(B) విద్యార్థి భవిష్యత్ ఆలోచనలు

(C) పరిసరాలు – పరిశుభ్రత

22. (A) కింది పద్యానికి భావం రాయండి. **3**

అల్పుడెప్పుడు పల్కు నాడంబరముగను
సజ్జనుండు పల్కు చల్లగాను
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా
విశ్వదాభిరామ వినుర వేమ.

**లేదా**

(B) కింది వచనం చదివి, దాని కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

చిన్నయసూరి అసలు పేరు పరవస్తు చిన్నయ. సూరి అనేది వీరి బిరుదు. క్రీ.శ 1809 లో జన్మించాడు. క్రీ.శ. 1862 లో మరణించాడు. శ్రీనివాసాంబ, వేంకట రామానుజాచార్యులు వీరి తల్లిదండ్రులు. బాల వ్యాకరణం, నీతి సంగ్రహం వీరి రచనలు.

**ప్రశ్నలు :**

(1) చినయసూరి అసలు పేరు ఏమిటి ?

(2) చిన్నయసూరి ఏ సంవత్సరంలో మరణించారు ?

(3) వీరి తల్లిదండ్రులెవరు ?

23. కింది వాటిల్లో **రెండింటికి** అర్థాలు రాసి, వాటిని స్వంత వాక్యాల్లో ప్రయోగించండి. **4**

(a) గర్వకారణం (b) శరణువేడు

(c) ప్రభావితం చేయుట (d) వెలుగు చూచుట

24. ఉత్ప్రేక్షాలంకారాన్ని సోధాహరణంగా వివరించండి. **2**

**లేదా**

అతిశయోక్తి అలంకారాన్ని నిర్వచించండి.

25. చంపకమాల పద్య లక్షణాలను తెలుపండి. **3**

**లేదా**

"క్షతివాతాహతి దూలి తూల శకలాకారంబు లై వాంద"

దీనిలో గణాలు గుర్తించి ఏ పద్యపాదమో తెల్పండి.

26. కింది వాటిల్లో **రెండు** సమాసాలు వివరించండి. **2**

(A) సురాసురులు (B) దానవ శ్రేణి

(C) గగన కుసుమం (D) ప్రాణి కోటి

27. కింది వాటిల్లో **రెండు** సంధి విశేషాలను తెల్పండి. **2**

(A) జీవావరణము (B) అద్దానవుడు

(C) పరోపకారం (D) ముందుండి

28. కింది వాటిల్లో **ఒక** దానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. **1**

(A) అమృతము (B) నిర్జరులు

(C) ఖగము (D) అనఘుడు

29. ఈ కింది పదాలకు ప్రకృతి – వికృతులు రాయండి. **2**

(A) ఆశ్చర్యం (B) ఆకాశం

(C) సెజ్జ (D) ఎద

30. (A) కింది వాటిల్లో **రెండింటికి** నానార్థాలు రాయండి. **2**

(a) కరము (b) కొమ్మ

(c) ఉత్తరము (d) శిఖ

**లేదా**

(B) కింది వాటిల్లో **రెండింటికి** పర్యాయ పదాలు రాయండి.

(a) స్వర్గలోకము (b) అనలము

(c) నిర్జరులు (d) బకము

31. మీ పాఠ్యాంశాన్ని ఆధారం చేసుకొని కింది ఖాళీలు పూరించండి. **3**

(A) మన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు _________ ప్రోత్సాహాన్ని ఇస్తున్నాయి.

(B) శ్రీనాథుని కవిత్వంలో _________, సమాస భూయిష్టత అధికంగా కనిపిస్తుంటాయి.

(C) _________ హాస్యరస ప్రధానమైన నవల.

32. కింది పదాలను నిఘంటు క్రమంలో అమర్చి, అర్థాలు రాయండి. **3**

(A) కల (B) పండు (C) అమ్మ

(D) బాపు (E) నీరు (F) విపణి